ప్రకాశం జిల్లా తేది:27.08.2024

ప్రజా శ్రేయస్సు కొరకు పాటుపడే పోలీసు సిబ్బంది సంక్షేమానికి సదా కృషి చేస్తున్న ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీయస్ గారు

మహిళా సిబ్బంది ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించిన జిల్లా ఎస్పీ గారు.

మహిళా సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు డాక్టర్లచే పలు వైద్య పరీక్షలు నిర్వహణ, ఉచిత మందుల అందజేత

మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం మరియు సమాజం బాగుంటుంది: జిల్లా ఎస్పీ గారు

ప్రజా శ్రేయస్సు కొరకు అహర్నిశలు పనిచేసే పోలీస్ సిబ్బంది ఆరోగ్యమే సంరక్షణే ధ్యేయంగా ప్రకాశం జిల్లా ఎస్పీ గారు ఒంగోలు పట్టణంలోని పలు హాస్పిటల్స్ వారి సహకారంతో మంగళవారం జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మహిళా పోలీసు సిబ్బంది, హోమ్ గార్డ్స్ వారి కుటుంబ సభ్యులకు, DPO మహిళా సిబ్బంది, సచివాలయ మహిళా పోలీసులకు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెగా మెడికల్ క్యాంపులో

ఈ మెడికల్ క్యాంపులో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, గైనకాలజీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్, డెర్మటాలజీ, డెంటల్,ఆప్తమాలజీ, పీడియాట్రిక్, షుగర్ & థైరాయిడ్, న్యూరో, జనరల్ సర్జరీ, బిఎండి టెస్ట్,ఈసీజీ, జనరల్ మెడిసిన్, మొదలైన విభాగాలకు చెందిన నిపుణులైన డాక్టర్లు బృందంచే 263 మహిళా సిబ్బందికి పలు వైద్య పరీక్షలు నిర్వహించి, తగిన చికిత్స చేసి ఉచితంగా మెడిసిన్ అందించారు. మహిళలకు వచ్చే సెర్వికల్, గర్భాశయ మరియు ఇతర క్యాన్సర్ లక్షణాలు, తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, HPV వ్యాక్సిన్ గురించి డాక్టర్ ప్రతిమా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ సంధర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది వారి ఆరోగ్య ప్రాధాన్యత కంటే ప్రజా భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారని, మహిళలు ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చినా కుటుంబ సభ్యులు బాధపడతారని గోప్యంగా ఉంచుతారని కావున ఏదైనా ఆరోగ్య సమస్య వస్తే నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే తగిన వైద్యం చేయించుకోవాలని సూచించారు. సిబ్బంది వారి ఆరోగ్య సంరక్షణ పట్ల తగినంత శ్రద్ధ వహించాలని, ఈ ఉచిత మెడికల్ క్యాంపు లో వారి ఆరోగ్య సమస్యలపై వైద్య పరీక్షలు చేయించుకుని తగిన చికిత్స తీసుకొని జీవితంలో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం మరియు సమాజం బాగుంటుందని, మహిళా సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి భారి స్థాయిలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన వైద్య బృందానికి జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు వరకు రూ.100 విలువ గల ఓ.పి ద్వారా తమ హాస్పిటల్ లో చూపించుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు శ్రీరామ్ హాస్పిటల్ వారు గత మెడికల్ క్యాంప్ లో తెలియజేసి ఉండగా వెంకట రమణ హాస్పిటల్ వారు పోలీస్ ఐ.డి కార్డు ద్వారా 3 సంవత్సరాలు ల్యాబ్ టెస్ట్ లపై 30%, కంటి అద్దాలపై 25% రాయితీలు, అలాగే ఆస్టర్ రమేష్ హాస్పిటల్ వారు డాక్టర్ కన్సల్టేషన్ పైన 50% డిస్కౌంట్, యూనిట్ లో చేసే ల్యాబ్

పరీక్షల పైన 25% డిస్కౌంట్ ఇస్తున్నట్లు ఈ మెడికల్ క్యాంపులో తెలిపారు. ప్రసాద్ హాస్పిటల్ వారు ఈ మెడికల్ క్యాంపులో ఉచితంగా మందులను అందించారు.

ఈ కార్యక్రమంలో ASP (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, AR ASP అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్. శ్రీనివాసరావు, ఏఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, తాలూకా సిఐ అజయ్ కుమార్, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ డాక్టర్లు ప్రతిమా, ఆంజనేయులు రెడ్డి, భారతి కొల్ల వెంకట రవీంద్రారెడ్డి, మువ్వల జోత్స్న, శ్యామసుందరి, మన్నం వీరయ్య చౌదరి హాస్పిటల్ డాక్టర్ వీరయ్య చౌదరి ( స్టేట్ వైస్ ప్రెసిడెంట్, ఐ. హెచ్ ఏ అండ్ జాయింట్ సెక్రెటరీ ఆఫ్ ఏపీ నర్సింగ్ హోమ్ అసోసియేషన్), వెంకట రమణ హాస్పిటల్ డాక్టర్లు సుబ్రహ్మణ్యేశ్వరి, సందీప్, ప్రసాద్ హాస్పిటల్ డాక్టర్లు జయ శేఖర్, త్రిలోచన్ సాయి, మహేష్ స్పయిన్ సెంటర్ డాక్టర్ దివ్య వారి సిబ్బంది మరియు 104 వాహన సిబ్బంది పాల్గొన్నారు.











